క్లుప్తంగా

మల్లేష్‌కు ఎస్‌ఐగా పదోన్నతి



డీఎస్పీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న మల్లేష్

కోదాడరూరల్ : కోదాడ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్‌ఐగా పనిచేస్తున్న మల్లేష్‌కు ఎస్‌ఐగా పదోన్నతి లభించింది. ఎస్‌ఐగా పదోన్నతి పొందిన సందర్భంగా ఆయన మంగళవారం డీఎస్పీ ప్రకాష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. డీఎస్పీ ప్రకాష్.. మల్లేష్‌ను అభినందించారు. ఆయనకు తోటి సిబ్బంది, మిత్రులు శుభాకాంక్షలు తెలిపారు.

17 స్పోర్ట్స్ కిట్లు మంజూరు

నడిగూడెం : మండల పరిధిలోని 15 గ్రామ పంచాయతీలు, రెండు ఆవాస గ్రామాల్లో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాల్లో క్రీడాకారులు ఆటలు ఆడుకునేందుకు గాను ప్రభుత్వం నుంచి 17 స్పోర్ట్స్ కిట్లు మంజూరైనట్లు ఎంపీడీఓ యం.యర్రయ్య మంగళవారం విలేకరులకు తెలిపారు. త్వరలో మండల కేంద్రంలోఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేతుల మీదుగా గ్రామ పంచాయతీలకు కిట్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. గ్రామీణ క్రీడాకారులు ఈ క్రీడా వస్తువులను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

ఆలయ చైర్మన్, ధర్మకర్తకు సన్మానం



సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

హుజూర్‌నగర్ : పట్టణంలోని శ్రీపార్వతి భీమలింగేశ్వరస్వామి ఆలయ నూతన ధర్మకర్తల మండలి చైర్మన్ బెల్లంకొండ అమర్‌గౌడ్, ధర్మకర్త శీలం సైదులును మంగళవారం పట్టణంలోని పొంచర్ల ముత్యాలమ్మ ఆలయంలో శాలువాలతో సన్మానించారు. ముందుగా ఆలయంలో పూజలు చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు కె.అరవింద్‌రెడ్డి, టి.ప్రసాద్ గౌడ్, దొడ్డ నరసింహారావు, ఆర్.రాము, పి.శ్రీనివాసరెడ్డి, పి.అశోక్‌కుమార్, టి.ఉపేందర్‌గౌడ్, పి.నరసింహ తదితరులు పాల్గొన్నారు.

భావితరాల భవిష్యత్‌కు దిక్సూచి ఉపాధ్యాయులు



ప్రధానోపాధ్యాయుడు తల్లాడ శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న సర్పంచ్ వీరమ్మరంగారెడ్డి

అనంతగిరి : భావితరాల భవిష్యత్‌కు దిక్సూచి ఉపాధ్యాయులని త్రిపురవరం సర్పంచ్ మందడి వీరమ్మరంగారెడ్డి అన్నారు. మంగళవారం బదిలీపై వెళ్లిన త్రిపురవరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తల్లాడ శ్రీనివాస్‌కు సర్పంచ్, ఉపాధ్యాయులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా శాలువాలు, పులమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

‘గృహలక్ష్మి’ అమలులో పేదలకు అన్యాయం

నేరేడుచర్ల : గృహలక్ష్మి పథకం అమలులో పేదలకు అన్యాయం జరిగిందని బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ రాపోలు నవీన్‌కుమార్ అన్నారు. మంగళవారం నేరేడుచర్లలోని గంగెద్ల కాలనీని ఆయన సందర్శించి మాట్లాడారు. మున్సిపాలిటీలో ఆస్తులు, భూములు ఉన్నవారికే గృహలక్ష్మి పథకం వర్తింపజేశారని, దీంతో పేదలకు నిరాశే మిగిలిందన్నారు. ఆయన వెంట బీఎస్పీ పట్టణ అధ్యక్షుడు కర్రి సతీష్‌రెడ్డి, నాయకులు జిలకర రామస్వామి, నాగార్జున, వీర కృష్ణ, శ్రీనివాస్, వీరబాబు తదితరులు ఉన్నారు.

డ్రెయినేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన



డ్రెయినేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్ వెంకటరెడ్డి

మునగాల : మండలంలోని నారాయణగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని నాల్గవ వార్డులో దుకాణం సెంటర్ నుంచి ముత్యాలమ్మ గుడి వరకు చేపట్టిన డ్రెయినేజీ నిర్మాణ పనులకు మంగళవారం సర్పంచ్ గోపిరెడ్డి వెంకటరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీటీసీ నిధుల నుంచి మంజూరైన రూ.2 లక్షల వ్యయంతో డ్రెయినేజీ నిర్మిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు మిట్టగణుపుల గురోజి, మాజీ ఉప సర్పంచ్ వీరస్వామి, గ్రామపెద్దలు మామిడి వీరబాబు, కొండ నాగరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ వీరయ్య, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

దరఖాస్తు గడువు పెంచాలి

హుజూర్‌నగర్ : పట్టణంలోని రామస్వామి గట్టు వద్ద ఉన్న సింగిల్ బెడ్‌రూం ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకునేందుకు గడువును పెంచాలని కోరుతూ పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త మన్సూర్ అలీ కోరారు. ఈమేరకు మంగళవారం అడిషనల్ కలెక్టర్ ప్రియాంకకు వినతిపత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

కోదాడ : తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం మధ్యాహ్న భోజన కార్మికులు కోదాడ పట్టణంలోని ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం రంగా థియేటర్ సెంటర్‌లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు ముత్యాలు మాట్లాడుతూ ఆరు రోజులుగా కార్మికులు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. 20 సంవత్సరాలుగా వెయ్యి రూపాయల వేతనానికి పనిచేస్తున్న కార్మికులకు 8 నెలల క్రితం మరో రెండు వేల రూపాయలు పెంచుతామని చెప్పిన ప్రభుత్వం నేటివరకు అమలు చేయలేదని అన్నారు. కార్మికులకు 18 వేల కనీస వేతనం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో గీత, అన్నపూర్ణమ్మ, తిరుపతమ్మ, నాగమణి, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

అదనపు బడ్జెట్ కేటాయించాలి

హుజూర్‌నగర్ : మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రభుత్వం అదనపు బడ్జెట్ కేటాయించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను కోరారు. మంగళవారం హుజూర్‌నగర్‌లో మధ్యాహ్న భోజన కార్మికులు సమ్మెలో భాగంగా ఒంటి కాలిపై నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్నం భోజన కార్మికులకు జీతాలు, బిల్లులు సరిగ్గా రాకున్నా అప్పులు తెచ్చి బడిపిల్లలకి కడుపు నింపుతున్నారని చెప్పారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు సూరమ్మ, లక్ష్మి, నాగమణి, మంగమ్మ, సత్యవతి, లక్ష్మి, వరలక్ష్మి, పద్మ, సామ్రాజ్యం, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

నడిగూడెం : మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని సీఐటీయూ మండల అధ్యక్షుడు మల్లెల వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల విద్యాధికారి కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్షకు మద్దతు తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, నాయకులు స్వరాజ్యం, ఉమ, తదితరులు పాల్గొన్నారు.



కోదాడ : ర్యాలీ నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు



గరిడేపల్లిలో..

మధ్యాహ్న భోజన కార్మికుల ర్యాలీ

గరిడేపల్లి : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన సమ్మె మంగళవారం ఆరవ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా మండల కేంద్రంలో కార్మికులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకుడు యాకుబ్ మాట్లాడుతూ గత ఆరు రోజులుగా మధ్యాహ్న భోజన కార్మికులు సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకురాళ్లు నాగమణి, పద్మ, అంజయ్య, విజయ, నాగమణి, రాజ్యం, సూరాంబమ్మ, స్వరూప, నిర్మల, నాగమ్మ, మాధవి తదితరులు ఉన్నారు.

మునగాల : మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేసి కార్మికులను ఆదుకోవాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చెరుకు ఏకలక్ష్మి కోరారు. మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయం ఎదుట చేపట్టిన మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మెకు మద్దతు ప్రకటించి మాట్లాడారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు బచ్చలకూరి స్వరాజ్యం, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం అధ్యక్షురాలు ధనమ్మ, కార్యదర్శి బచ్చలకూరి మంగమ్మ, కె.సరోజన, నాగమ్మ, లింగమ్మ, బొందమ్మ, జి.సైదమ్మ, సుభద్ర, ఎల్.సరోజన, రంగమ్మ, నరసమ్మ, కె.ప్రమీల, ధనలక్ష్మి, అరుణ, సువార్త, డి.లక్ష్మి పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మేళ్లచెరువు : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు పట్టెపు సైదులు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో మధ్యాహ్న భోజన కార్మికులు నిరవధిక సమ్మెలో మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. కార్యక్రమంలో దానయ్య, ప్రమీల, సైదమ్మ, నాగేంద్రమ్మ, భూలక్ష్మి, అమృతరావు, పద్మకుమారి తదితరులు పాల్గొన్నారు.

మఠంపల్లి : మధ్యాహ్నం భోజన కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి మాలోత్ బాలునాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మెలో ఆయన పాల్గొని నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ సయ్యద్ రన్‌మియా, మండల అధ్యక్ష, కార్యదర్శులు కాంతకుమారి, గోవిందమ్మ, సాలమ్మ, సత్యావతి, పద్మ, లక్ష్మి, భద్రమ్మ, కాంత, పుష్ప తదితరులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ : ఒంటి కాలిపై నిలబడి నిరసన తెలుపుతున్న మధ్యాహ్న భోజన కార్మికులు



మఠంపల్లి : మోకాళ్లపై కూర్చొని నిరసన తెలుపుతున్న సీపీఎం, సీఐటీయూ నాయికులు

బీఆర్‌ఎస్ హయాంలో గ్రామాలు అభివృద్ధి

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : బీఆర్‌ఎస్ ప్రభుత్వం హయాంలో గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నాయని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. చింతలపాలెం మండలం పులిచింతల ప్రాజెక్టు కాలనీ గ్రామంలో రూ.10 లక్షలతో ట్రాన్స్‌ఫార్మర్, కరెంటు స్తంభాల ఏర్పాటు పనులను మంగళవారం ఆయన ప్రారంభించారు. గుడిమల్కాపురంలో క్రీడాకారులకు క్రికెట్ క్రీడా వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తెలంగాణను అన్నపూర్ణ రాష్ట్రంగా మార్చిన ఘనత, రైతులకు 24 గంటల నాణ్యమైన కరెంట్ అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీనివాసరావు, సర్పంచ్ పెరుగు పద్మ సుబ్బారావు, డీసీసీబీ డైరెక్టర్ రంగాచారి, ఎంపీటీసీ సైదిరెడ్డి, ఎంపీఓ జగదీష్, విద్యుత్ ఏడీఈ వెంకన్న, ఏఈ హారిక, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



క్రీడా సామగ్రి అందజేస్తున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

మౌలిక వసతుల కల్పనకు కృషి

- మాజీ ఎమ్మెల్యే పద్మావతి

కోదాడ : పట్టణంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు కోదాడ మాజీ ఎమ్మెల్యే నలమాద పద్మావతి అన్నారు. పట్టణ పరిధిలోని 18వ వార్డులో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నిధుల నుంచి మంజూరైన రూ.5 లక్షలతో చేపట్టిన డ్రెయినేజీ నిర్మాణ పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గంలో అడుగడుగునా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చేసిన అభివృద్ధి పనులు కనిపిస్తాయన్నారు. పట్టణాభివృద్ధి జరగాలంటే మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని, ప్రజలు కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కర్రి శివసుబ్బారావు, కౌన్సిలర్లు కందుల కోటేశ్వరరావు, గంధం యాదగిరి, కోళ్ల కోటిరెడ్డి, నాయకులు చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, వంగవేటి రామారావు, గరిణె శ్రీధర్, పాలూరి సత్యనారాయణ, బూత్కూరి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



డ్రెయినేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న మాజీ ఎమ్మెల్యే పద్మావతి

పాషా మృతి కాంగ్రెస్‌కు తీరని లోటు

హుజూర్‌నగర్‌రూరల్ : సయ్యద్ పాషా మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్ అన్నారు. హుజూర్‌నగర్ మండలంలోని మర్రిగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు పాషా ఇటీవల అనారోగ్యానికి గురై మంగళవారం హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. డీసీఎంఎస్ డైరెక్టర్, పీసీసీ సభ్యుడు దొంగరి వెంకటేశ్వర్లుతో కలిసి పాషా మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి వెంట మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు అబిద్ అఖ్మతుల్లా, ఎస్‌డి జానిమియా, చింతకాయల రాము, బిక్కస్, రబ్బాని, అలీ, ఇబ్రహీం తదితరులు ఉన్నారు.

5 శాతం ఐఆర్ ప్రకటనపై నిరసన

కోదాడరూరల్ : రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు, పెన్షనర్స్ సంఘాలతో చర్చలు జరపకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకొని ఐఆర్‌ను ప్రకటించి నిరాశ, నిస్పృహలకు గురి చేసిందని పెన్షనర్స్‌ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య అన్నారు. పీఆర్‌సీ, ఐఆర్ ప్రకటన పట్ల మంగళవారం పట్టణంలోని పెన్షనర్స్ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పీఆర్‌సీపై కమిటీని ఏర్పాటు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. 5 శాతం ఐఆర్‌ను ప్రకటించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం 20 శాతం ఐఆర్‌ను ప్రకటించాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని ఆ సంఘం నాయకులు తీర్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బొల్లు రాంబాబు, తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయుల నిరసన

చిలుకూరు : ప్రభుత్వం ఉపాధ్యాయులకు 5 శాతం ఐఆర్ ప్రకటించడాన్ని ఖండిస్తూ యూఎస్‌పీసీ పిలుపు మేరకు మంగళవారం చిలుకూరు జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో 27 శాతం అనాటి ప్రభుత్వం 27 శాతం ఐఆర్‌ను ప్రకటించగా నేటి ప్రభుత్వం ప్రస్తుతం 7 శాతం ఐఆర్ ప్రకటించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. 30 శాతం ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు కందిబండ రామారావు, గుండు ఆదినారాయణ, రామిరెడ్డి, రవికుమార్, దస్తగిరి, వెంకటేశ్వర్లు, జానిమియా, శ్యామ్‌సన్, సుధీర్‌రెడ్డి, అన్వర్, ఖలీల్, నిర్మల, పద్మా, సజ్జనకుమారి తదితరులు పాల్గొన్నారు.



కోదాడరూరల్ : సమావేశంలో మాట్లాడుతున్న రావెళ్ల సీతారామయ్య



చిలుకూరు : నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

ఆశా వర్కర్లకు కనీస వేతనం ఇవ్వాలి



చిలుకూరు : మాజీ ఎమ్మెల్యే పద్మావతికి వినతిపత్రం అందజేస్తున్న ఆశా వర్కర్లు



మునగాల : సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడుతున్న ఏకలక్ష్మి

చిలుకూరు : ఆశా వర్కర్లకు కనీస వేతనం అమలు చేయాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. మంగళవారం చిలుకూరులో ఆశా వర్కర్లు చేస్తున్న నిరవధిక సమ్మెకు ఆమె సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఆశాలకు పనికి తగిన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు కాంగ్రెస్ పార్టీకి వారికి అండగా ఉంటుందన్నారు. అనంతరం ఆశా వర్కర్లు తమ డిమాండ్ల వినతిపత్రాన్ని పద్మావతికి అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కొడారు బాబు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కీత వెంకటేశ్వర్లు, పిండ్రాతి హనుమంతరావు, గంగిరెడ్డి నాగిరెడ్డి, నరసింహారావు, ఆశా వర్కర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

మునగాల : ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చెరుకు ఏకలక్ష్మి డిమాండ్ చేశారు. తమ డిమాండ్ల సాధన కోసం గత తొమ్మిది రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న ఆశా వర్కర్లకు మంగళవారం ఆమె సంఘీభావం తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు బచ్చలకూరి స్వరాజ్యం, ఆశా వర్కర్ల యూనియన్ మండల నాయకులు కురాకుల అనిత, ఎస్.వాణి, వై.లక్ష్మి, కె.మార్తమ్మ, బి.నాగలక్ష్మి, ఎం.లక్ష్మి, గోవిందమ్మ, డి.లక్ష్మి, జి.ప్రమీల, ఏ.సైదమ్మ, పాల్గొన్నారు.



నేరేడుచర్ల : వైద్యాధికారులకు సమ్మె నోటీస్ అందజేస్తున్న ఆశా వర్కర్లు

ఆశా వర్కర్లకు నిర్దిష్టమైన వేతనం చెల్లించాలి

నేరేడుచర్ల : ఆశా వర్కర్లకు నిర్దిష్టమైన వేతనాన్ని అమలు చేయాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు పారేపల్లి శేఖర్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం అయన నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా వర్కర్లతో కలిసి జిల్లా మలేరియా అధికారి డాక్టర్ సాహితి, పీహెచ్‌సీ వైద్యాధికారి నాగినిలకు సమ్మె నోటీస్ ఇచ్చి మాట్లాడారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ నీలా రామ్మూర్తి, ఆశా వర్కర్లు తులసి, మంజుల, స్వప్న, రజిత, జ్యోతి, లక్ష్మి, స్వాతి తదితరులు ఉన్నారు.

బీఆర్‌ఎస్ గెలుపునకు కృషిచేయాలి

మఠంపల్లి : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ గెలుపునకు ప్రతిఒక్క కార్యకర్త కృషిచేయాలని ఎంపీపీ ముడావత్ పార్వతీకొండానాయక్ కోరారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు పెదవీడు, చౌటపల్లి గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన పార్టీ బూత్ స్థాయి కమిటీ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు మన్నెం శ్రీనివాసరెడ్డి, కృష్ణవేణిసరేష్, సయ్యద్ బీబీజుతుబ్, మాజీ ఎంపీపీ కుమ్మరికుంట్ల లక్ష్మీవెంకటనారాయణ, వెంకటేశ్వర్లు, రామచంద్రయ్య, సైదులు, సీరాంరెడ్డి, వీరారెడ్డి, శ్రీనివాసరెడ్డి, హుస్సేన్, ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ ముడావత్ పార్వతి

అజయ్‌కుమార్ మిశ్రాను మంత్రివర్గం నుంచి తొలగించాలి

హుజూర్‌నగర్ : యూపీలోని లఖింపూర్ ఖేరీలో రెండేళ్ల క్రితం నిరసన తెలుపుతున్న రైతుల మృతికి కారకులైన కేంద్ర మంత్రి అజయ్‌కుమార్ మిశ్రాను మంత్రివర్గం నుంచి తొలగించాలని తెలంగాణ రాష్ట్ర కౌలు రైతుల సంఘం ప్రధాన కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణ డిమాండ్ చేశారు. అజయ్‌కుమార్ మిశ్రాపై చర్యలు తీసుకోకపోవడాన్ని నిరసిస్తూ మంగళవారం పట్టణంలోని మెయిన్ రోడ్డుపై తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్, నాయకులు యల్లావుల రమేష్, పి.వాసుదేవరావు, ఎ.పున్నయ్య, ఐ.వెంకటేశ్వర్లు గోపి, లక్ష్మీనారాయణ, నాగరాజు, వెంకన్న, రమణ, మంగయ్య, మల్సూర్, సైదులు, బాలరాజు, మదార్ తదితరులు పాల్గొన్నారు.

మునగాల : లఖింపూర్ ఖేరీలో పలువురు రైతులు, ఓ జర్నలిస్టు మరణానికి కారకుడైన కేంద్ర మంత్రి అజయ్‌కుమార్ మిశ్రాను మంత్రివర్గం నుంచి తొలగించాలని, రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని సీపీఎం, ప్రజా సంఘాల నాయకులు కోరారు. మంగళవారం మండలంలోని కొక్కిరేణిలో బ్లాక్ డేగా పాటిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం కార్యదర్శి నందిగామ సైదులు, రైతు సంఘం కార్యదర్శి రావులపెంట వెంకన్న, మండల కమిటీ సభ్యులు రావులపెంట బ్రహ్మం, శంభయ్య, డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు చినసైదులు, గురుమూర్తి పాల్గొన్నారు.

నేరేడుచర్ల : ఉత్తరప్రదేశ్‌లోని లఖింపూర్ ఘటనలో రైతులు, విలేకరి మృతి పట్ల తెలంగాణ రైతు సంఘం నేరేడుచర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నేరేడుచర్లలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల కార్యదర్శి పాతూరి శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ రైతులు, విలేకరి మృతికి కారణమైన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి అజయ్‌కుమార్‌ను మంత్రి వర్గం నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు నీల రామ్మూర్తి, దోరేపల్లి వెంకటేశ్వర్లు, కాసాని వెంకన్న, కోదాటి సైదులు, ఏసు, రామనాథం, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

నిందితులకు కఠినంగా శిక్షించాలి

గరిడేపల్లి : ఉత్తర్‌ప్రదేశ్‌లోని లఖింపూర్ జిల్లాలో రెండు సంవత్సరాల క్రితం జరిగిన ఘటనలో రైతుల మృతికి కారణమైన నిందితులను తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు పోటు లక్ష్మయ్య కోరారు. మంగళవారం మండలంలోని వెలిదండలో నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గ్రామ కార్యదర్శి మేకల కనకరావు, వీసాల వెంకటేశ్వర్లు, కామళ్ల నవీన్, దాసురాజు, నాగేశ్వర్‌రావు, శ్రీను, ఎల్లయ్య, నర్సింహారావు, జానకి, రాములు, అప్పయ్య, శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

నడిగూడెం : లిఖింపూర్ ఖేరీ ఘటనలో రైతులు, పాత్రికేయుల మరణానికి కారణమైన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి అజయ్‌కుమార్‌ను మంత్రి వర్గం నుంచి తొలగించాలని సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మండవ నర్సింహస్వామి, వీరయ్య, లింగయ్య, వీరబాబు, శ్రీను, కృష్ణ, వెంకన్న, నర్సయ్య, చంద్రయ్య పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ : కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు



మునగాల : కొక్కిరేణిలో నిరసన వ్యక్తం చేస్తున్న రైతు సంఘం నాయకులు



నేరేడుచర్ల : నిరసన వ్యక్తం చేస్తున్న రైతు సంఘం నాయికులు

పేదలకు ఇళ్లు ఇవ్వాలని వినతి

హుజూర్‌నగర్ : నిరుపేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు కేటాయించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్యగౌడ్ కోరారు. ఈమేరకు మంగళవారం హుజూర్‌నగర్‌లోని తహసీల్దార్ నాగార్జునరెడ్డికి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఇళ్లు లేని పేదలు ఇళ్ల కోసం గతంలో అనేకసార్లు ఇచ్చిన దరఖాస్తులు ఏమయ్యాయని తహసీల్దార్‌ను ప్రశ్నించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ముస్తఫా, వేణు, వెంకన్న, శ్రీను, ఆంజయ్య, కృష్ణ, సైదులు పాల్గొన్నారు.

మద్దతు ధర చట్టం చేయాలి

హుజూర్‌నగర్ : రైతులకు మద్దతు ధర చట్టం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు పల్లె వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్‌లో ఆ సంఘం ఆధ్వర్యంలో బ్లాక్ డే నిర్వహించి మెయిన్ రోడ్డుపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులపై పెట్టిన కేసులను ప్రభుత్వం ఎత్తివేయాలని కోరారు. విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు బ్రహ్మం, హుస్సేన్, శీలం శ్రీను, వీరయ్య, వెంకటేశ్వర్లు, వీరమల్లు, వెంకన్న, వెంకటి, శ్రీను, నాగేశ్వరరావు, యూస్సీ పాల్గొన్నారు.

ధర్నాకు తరలివెళ్లిన తొలిదశ ఉద్యమకారులు

కోదాడ : తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 1969లో జరిగిన ఉద్యమంలో పాల్గొన్న తొలిదశ ఉద్యమకారులకు ప్రభుత్వం చేయూతనివ్వాలని కోరుతూ మంగళవారం రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించిన ధర్నాకు కోదాడ నుంచి పలువురు తొలిదశ ఉద్యమకారులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉచిత బస్‌పాస్, ఆరోగ్యబీమా, ఇంటి స్థలం వంటి ఉద్యమకారుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ధర్నాకు వెళ్లిన వారిలో శాకమూడి విశ్వేశ్వరరావు, కత్రం సీతారామిరెడ్డి, శివాజీరెడ్డి, వాచేపల్లి వెంకటేశ్వరరెడ్డి, హరిబాబు, నర్సయ్య, కుటుంబరెడ్డి తదితరులు ఉన్నారు.

అండర్ పాస్ పూర్తిచేయాలని రాస్తారోకో

మేళ్లచెరువు : మండల కేంద్రం పరిధిలోని చింతలపాలెం రోడ్డులో చేపట్టిన రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణ పనులను పూర్తిచేయాలని సీపీఐ నాయకులు కోరారు. మంగళవారం చింతలపాలెంలో రోడ్డుపై రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి పాపిరెడ్డి మాట్లాడుతూ బ్రిడ్జి నిర్మాణం చేపట్టి సంవత్సరాలు గడుస్తున్నా పనులు పూర్తికాక ప్రయాణికులు, రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు సృజన, జిల్లా కమిటీ సభ్యుడు నారాయణరెడ్డి, రవి, కోటమ్మ, వీరబాబు, రామారావు, సాయి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



రాస్తారోకో చేస్తున్న సీపీఐ నాయకులు

సంక్షిప్త సమాచారం

కంప్యూటర్ ఆపరేటర్ల సమస్యలు పరిష్కరించాలి

నడిగూడెం : పంచాయతీరాజ్ శాఖలో పనిచేస్తున్న ఈ- పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ఈ- పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల సంఘం జిల్లా కార్యదర్శి నేరెళ్ల హరీష్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆపరేటర్లలకు పేస్కేల్ అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు.

పిచ్చమ్మకు నివాళి

గరిడేపల్లి : మండలంలోని పొనుగోడు గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ వార్డు సభ్యురాలు చామకూరి పిచ్చమ్మ ఆకస్మికంగా మృతి చెందారు. మంగళవారం ఆమె కుటుంబాన్ని మాజీ జెడ్పీటీసీ పెండెం శ్రీనివాస్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ వీరంరెడ్డి శంభిరెడ్డి, బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గుగులోతు కృష్ణనాయక్, ముచ్చపోతుల కృష్ణ, ఎంపీటీసీ వెంకటరమణ, సీనియర్ నాయకులు రామ్ సైదులు, సైదయ్యలు పరామర్శించారు. పిచ్చమ్మ మృతదేహం వద్ద నివాళులు అర్పించారు.

జామ్లానాయక్ మృతి బాధాకరం

మునగాల : మండలంలోని తాడువాయి గ్రామపంచాయతీ పరిధిలో గల తాడువాయి తండాకు చెందిన మాజీ సర్పంచ్ మాలోతు లక్యానాయక్ తండ్రి జామ్లానాయక్ (95) మృతి బాధాకరమని బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తొగరు రమేష్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు సుంకర అజయ్‌కుమార్ తెలిపారు. మంగళవారం అనారోగ్యానికి గురై మృతిచెందిన జామ్లానాయక్ మృతదేహం వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు ఉప్పల యుగంధర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చిర్రా సైదులు, సర్పంచ్ లొడంగి సంజీవ, కోల అంజనేయులు, మాళోతు శ్రీను, సోమయ్య, సొంపంగు గోపి పాల్గొన్నారు.

విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిస కావొద్దు

మఠంపల్లి : విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిస కాకుండా, సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలని మోటివేషనల్ ట్రైనర్ ఈషా సుశ్రిత సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని మాస్ఫోర్ట్ హైస్కూల్, కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించి మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాళ్లు బ్రదర్ వినోద్‌కుమార్‌రెడ్డి, విజయకుమారి, విదార్థులు పాల్గొన్నారు.

సత్యనారాయణరెడ్డి దంపతులకు సత్కారం

మునగాల : మండలంలోని ముకుందాపురం గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు నర్రా సత్యనారాయణరెడ్డి- పద్మ దంపతులను మంగళవారం కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలంలో గల శ్రీసీతారామచంద్ర దేవస్థానంలో దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో సత్కారించారు. ఈ సందర్భంగా సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ తాను దేవాలయానికి రూ.లక్ష విరాళం అందజేసినట్లు తెలిపారు.